# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 286 పేజీలు - 6 శుక్రవారం 06 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




- ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో ప్రపంచమే మారుతోంది
- కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో పెను మార్పులు
- ఎఐతో సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం
- 'గ్లోబల్ ఏఐ' సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

## ప్రపంచగతిని మార్చేస్తున్న
# సరికొత్త ఆవిష్కరణలు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నేటి తరం అద్భుత ఆవిష్కరణ ఏఐ అని కొనియాడారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్‌లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంలో సదస్సులో చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయి. అవి ఆశలతో పాటు భయాన్నీ తీసుకొస్తాయి. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశాం. నాస్కామ్ సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరుగుతుంది. ఆవిష్కరణలకు పారిశ్రామిక నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తోంది. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు. రైల్ ఇంజిన్, టీవి, కెమెరాతో ప్రారంభమైన ఆవిష్కరణలు ఇప్పుడు ఆర్టిఫీషియల్ దాకా వచ్చాయిన సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. క్రమంగా టెక్నాలజీ పెరుగుతోంది.. ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఎఐ కి మొదటి ప్రాధాన్యత ఇస్తూ పెట్టబడి దారులను ఆహ్వానిస్తున్నామనం ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎఐ రంగంలో పరిజ్ఞానం ఉన్నవారికి అవకాశాలు వివరాలు 2లో



- రాష్ట్రం అతలాకుతలం అయినా పట్టింపులేని నేతలు
- విమర్శలు వస్తున్నా పట్టించుకోని నాయకగణం

## బిజెపి మాటలకు..
# చేతలకు చాలా తేడా

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** డబుల్ ఇంజన్ సర్కార్ కావాలి..తెలంగాణలో తదుపరి తమదే ప్రభుత్వం అంటున్న బిజెపి.. ప్రజలకు సేవలు అందించడంలో...వారి కష్టాల్లో పాలు పంచుకోవడంలో మాత్రం శ్రద్ధ చూపడం లేదు. కేవలం పడికట్టు పదాలు, గంభీర ఉపన్యాసాలతో కాలం గడిపేస్తున్నారు. ఖమ్మం, మహబూబాబాద్ అతలాకుతలం అయ్యింది. అయినా పెద్దగా స్పందించలేదు. ఇంతకన్నా దారుణం, ఘోరం మరోటి ఉండదు. ఒక్కరు కాదు...ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నారు. మరో ఆరుగురు ఎంపిలు ఉన్నారు. ప్రజలు వారిని నమ్మి గెలిపించారు. ఇలాంటి విపత్కర సమయంలో మేమున్నామని ముందుకు రాకపోవడం, అదంతా కాంగ్రెస్ తప్పిదమన్న రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం నిధులు ఉన్నాయి...ఖర్చు పెట్టుకోండని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఓ ఉచిత సలహా పడేశారు. ఇకపోతే తెలంగాణ భారతీయ జనతా పార్టీ నాయకులు అసలైన విషయాలపై స్పందించడం లేదు. ముఖ్య నేతలంతా ఎవరికి వారే అన్నట్లుగా ఉంటున్నారు. ఈ పరిమామం వల్ల అసలు బీజేపీలో ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కావడం లేదు. తాజాగా వరదల విషయంలో కేందాన్ని కాంగ్రెస్ పార్టీ పదేపదే సాయం కోరుతోంది. వివరాలు 2లో

- విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ జివో విడుదల - ఉపాధ్యాయ దినోత్సవంలో డిప్యూటి సిఎం భట్టి

# విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** విద్యారంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందుకు తగ్గట్లుగా నిర్ణయాలు కూడా తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. అలాగే విద్య నేర్పుతున్న గురువులకు ఈ ప్రభుత్వం అంతే ప్రాధాన్యత ఇస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 41 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన రవీంద్ర భారతిలో గురు పూజోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మొత్తం 27,862 ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేశామని అన్నారు. రాష్ట్రంలో వరదల సమస్యల వల్ల సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు వివరాలు 2లో

# కొణతం దిలీప్ అరెస్ట్

- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్
- ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పాలని డిమాండ్



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** ప్రజాపాలన అంటేప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కటమేనా అని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ దిలీప్ అరెస్ట్‌ను ఆయన ఖండించారు.కొంతకాలంగా ప్రభుత్వ అసమర్థ చేతగాని తనాన్ని దిలీప్ ప్రశ్నించటాన్ని రేవంత్ సర్కార్ తట్టుకోలేక పోతోందన్నారు. కొన్ని రోజుల క్రితం కూడా తప్పుడు కేసులో ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తే హైకోర్టు చీవాట్లు పెట్టిన బుద్ధి రాలేదన్నారు. ఎలాగైనా గొంతునొ క్కాలన్న ఉద్దేశంతో మరోసారి అక్రమంగా అదుపులోకి తీసుకున్నారన్నారు. కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ఏ కేసులో అదుపులోకి తీసుకుంటున్నారో కూడా చెప్పకుండా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. అక్రమ అరెస్ట్‌లు, నిర్బంధాలతో పాలన కొనసాగించవచ్చునుకుంటే అది భ్రమే అవుతుందన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అక్రమ నిర్భందాలు చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాళ్లు మరింత పుట్టుకొ స్తారన్నారు. అక్రమంగా దిలీప్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు వెంటనే ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 9 నెలలుగా తెలంగాణలో వాక్ స్వాతంత్రం లేదని, నిరంకుశ పాలన సాగుతోందని కేటీఆర్ మండిపడ్డారు.

## కేజ్రీవాల్ బెయిల్
# పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

- తీర్పును 10కి వాయిదా వేసిన సుప్రీం ధర్మాసనం




## పంచాయతీ 'ఓటరు జాబితా' షెడ్యూల్‌లో
# మార్పులు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో పంచాయతీ ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్ లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. ఇదివరకే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం రేపు ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించాల్సి ఉండగా దానిని ఈ నెల 13వ తేదీకి మార్చినట్లు ఎస్ఈసీ పార్థసారథి గురువారం వెల్లడించారు.ఈ నెల 18,19 తేదీల్లో రాజకీయ పార్టీలతో సమావేశం అవుతామని ఈ నెల 28న వార్డుల వారీగా తుది జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు.



# కొత్త ఓటర్లూ పేర్లను నమోదు చేసుకోండి: సీఈఓ



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025 ఆగస్ట్ 20 నుండి ప్రారంభమైందని తెలంగాణ ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. రాబోయే నాలుగు నెలలు ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే 18 ఏళ్లు నిండిన వారందరూ..2025 జనవరి 1 తేదీకి 18 ఏళ్లు నిండబోయే వారు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. Voters.eci.gov.in/ Voter Helpline Mobile app ద్వారా నమోదు చేసుకోవచ్చని సీఈవో సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

## సిఎంను ఆహ్వానించిన ఖైరతాబాద్ ఉత్సవ కమిటీ

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** వినాయక నవరాత్రి ఉత్సవాలకు రావాలని సిఎం రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ శ్రీ గణెళిష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం అందించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అర్చకులు ఆశీర్వచనం అందించారు. వీరివెంట ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేదంర్ తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే ఖైరతాబాద్ గణెళిణ్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేశారు.

## పాల బిల్లుల కోసం పాడిరైతుల ఆందోళన

**తొలి అక్షరం/నాగర్‌కర్నూల్,సెప్టెంబర్5:**పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను వెంటనే చెల్లించాలని పాడి రైతులు రో÷–డడెక్కారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గేట్ వద్ద కోదాడ–జడ్చర్ల ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా క్యాన్లలో ఉన్న పాలను రోడ్డుపై పారబోసి నిరసన తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థ అయిన విజయ డెయిరీకి పాలు పోస్తున్నామని, అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బిల్లులు చెల్లించకుండా మొండిగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రెండు నెలల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరికి బీఆర్ఎస్ నాయకులు మద్దతు పలికారు.

## తాలిపేరు ప్రాజెక్టుకు మళ్లీ వరద

**తొలి అక్షరం/భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్ 05 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు మధ్యంతర ప్రాజెక్టుకు మళ్లీ వరద పోటెత్తుతోంది. జలాశయం ఎగువ ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్‌లో కురిసిన వర్షాలకు భారీగా ఇన్‌ప్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తి 46 వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తాలిపేరుతో పాటు చింతవాగు, రోటెంత వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఏఈ ఉపేందర్ ప్రాజెక్టు వద్దకు చేరుకొని వరద పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## గ్రూప్-4 నియామకాలపై హైకోర్టు కీలక ఆదేశాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్5:** గ్రూప్–4 నియామకాలపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో గ్రూప్–4 పోస్టుల నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది. ట్రాన్స్‌జెండర్లకు స్పెషల్ రిజర్వేషన్ల కల్పనపై 10 రోజుల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2022 డిసెంబర్ లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించకపోవడంపై పలువురు కోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులిచ్చింది.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ ఎన్ కౌంటర్

**తొలి అక్షరం/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సెప్టెంబర్5:** కరకగూడెం మండలం రఘునాథపాలెం పంచాయితీ పరిధిలోని అటవీ ప్రాంతంలో కాల్పులు జరిగాయి. గ్రేహౌండ్స్ బలగాలకు,లచ్చన్న దళానికి మధ్య ఎదురు కాల్పులు జరగగా లచ్చన్నతో సహా దళ సభ్యులు మొత్తం ఆరుగురు మృతి చెందారు. ఎదురు కాల్పుల్లో ఇద్దరు గ్రేహౌండ్ కానిస్టేబుల్స్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని మణుగూరు నుండి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఈ ప్రాంతంలో గత కొంతకాలంగా మణుగూరు ఏరియా కమిటీ కార్యదర్శి లచ్చన్న దళం కార్యకలాపాలు కొనసా గిస్తోంది. ఛత్తీస్‌ఘడ్ నుంచి వలస వచ్చిన మావోయిస్టు పార్టీకి చెందిన లచ్చన్న నాయకత్వంలో ఈ దళం సంచరిస్తోంది.

## పవన్ కళ్యాణ్‌కు స్వల్ప అస్వస్థత

### - జ్వరంతోనే అధికారులతో సమీక్ష

**తొలి అక్షరం/అమరావతి,సెప్టెంబర్ 05:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. వైరల్ జ్వరం, దగ్గుతో బాధ పడుతున్నారు. అయినా, వరద ప్రాంతాల్లోని పారిశుద్ధ్య నిర్వహణపై పవన్ తన నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని, సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం, దోమల బెడద తీవ్రత ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని చెప్పారు. స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలేరు రిజర్వాయర్‌కి వరద ముప్పుపై ఆరా తీశారు.



# ప్రపంచగతిని మార్చేస్తున్న సరికొత్త ఆవిష్కరణలు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం అన్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏఐ రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో ఏఐ అభివృద్ధికి చేపట్టే చర్యలను ఇందులో పేర్కొన్నారు. ఈ సదస్సుకు వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఏఐలో పూర్తిగా పట్టు సాదించబోతున్నామన్నారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఏటా అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. డీప్‌ఫేక్ లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఐని సరైన దారిలో ఉపయోగించుకుంటామని చెప్పారు. ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నామని పేర్కొన్నారు. ఎథికల్ ఏఐ విషయంలో జపాన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌కు సమీపంలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయి ఏఐ కంపెనీలు ఇక్కడ ఏర్పాటు అయ్యేలా చూస్తామని వివరించారు. రాబోయే రెండు రోజులు హెచ్ఐసీసీ వేదికగా ఏఐ పైనా చర్చలు, సెమినార్లు ఉంటాయని శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ డెవలప్‌మెంట్‌కు మంచి అవకాశాలు ఉన్నాయని శ్రీధర్ బాబు అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దుర్వినియోగం చేయొద్దని ఆయన సూచించారు. హైదరాబాద్ లో 200 ఎకరాలు కేటాయించి ఏఐ సిటీని ఏర్పాటు చేస్తాము. రాబోయే మూడేళ్లల్లో గ్లోబల్ ఏఐ హబ్ గా హైదరాబాద్ అవతరిస్తుందని మంత్రి అన్నారు. ఏఐ పెట్టుబడులకు ఇండియా గమ్యస్థానంగా ఉందని ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో నిపుణులైన 2వేల మంది ఏఐ నిపుణులు సదస్సుకు వచ్చారు.

## వరద బాధితుల ఖాతాల్లో ఆర్థిక చేయూత



**తొలి అక్షరం/ఖమ్మం,సెప్టెంబర్5:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుమీడియాతో మాట్లాడూతూ గురువారం నుంచి వరద బాధితుల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేస్తామని ఆయన తెలిపారు. ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నోళ్లకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. "వరద ప్రభావిత ప్రాంతాల్లో బురద తొలగించేందుకు అదనంగా పారిశుధ్య కార్మికులను, ట్రాక్టర్లను పక్క జిల్లా నుంచి రప్పిస్తున్నాం. వరదల్లో పూర్తిగా మునిగిన ఇండ్లు 7 వేలకు పైగా ఉన్నాయి. బాధితులకు ఆహారం, తాగునీరు అందిస్తున్నాం. నిత్యావసర సరుకులు పంపిణీ చేశాం అని వెల్లడించారు. ఇంకా పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరగలేదన్నారు. గత వందేండ్లలో ఎన్నడూ ఇలాంటి వరదలు రాలేదని అయినా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా సహాయక చర్యలు చేపట్టామన్నారు. సహాయక చర్యలు పాలుపంచుకున్న అధికారులు, సిబ్బంది ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఫైర్ ఇంజన్లతో రోడ్లను శుభ్రం చేస్తున్నట్టు చెప్పారు. వ్యాధులు ప్రబలకుండా హెల్త్ డిపార్ట్మెంట్‌ఆధ్వర్యంలో పది బృందాలు రంగంలోకి దిగాయని ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ శ్రీజ, సీపీ సునీల్ దత్, కమిషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కెనాల్స్, చెరువుల పునరుద్దరణ

### - తక్షణం టెండర్లు పిలవండి: అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్



**తొలి అక్షరం/మహబూబాబాద్,సెప్టెంబర్5:** భారీ వర్షాలకు తెగిపోయిన చెరువుకట్టలు, కెనాల్స్ పునరుద్ధరణకు వారం రోజుల్లో టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంభవించిన వర్షపు ఉధృతికి జరిగిన నష్టంపై గురువారం నాడు నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులు, కాలువల పునరుద్ధరణతో పాటు పాక్షికంగా దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మతులకు కూడా టెండర్ల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలన్నారు. వెంటనే పాలనాపరమైన అనుమతులు తీసుకుని శుక్రవారం ఉదయానికి ఆన్‌లైన్‌లో టెండర్లు అప్‌డేట్ చెయ్యాలని మంత్రి అధికారులకు సూచించారు. ఇంతటి వర్షపు ఉధృతిలోనూ విధుల్లో నిమగ్నమయి పనిచేసిన నీటిపారుదల శాఖా సిబ్బందిని ఆయన అభినందించారు. అయితే అదే సమయంలో తాను స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు కొన్ని వాస్తవాలు వెలుగు చుశాయన్నారు.రెగ్యులేటరీలు, షట్టర్లు పనిచేస్తున్నాయా లేదా అన్న పరిశీలన కనిపించలేదన్నారు. తద్వారా విపత్తులు సంభవించినప్పుడు దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఒక దగ్గర రెగ్యులేటరీ జామ్ అయ్యిందన్నారు. మరోచోట షట్లర్ ఎత్తుతుంటే తెగిపోయిందన్నారు. ఈ తరహా సంఘటనలు మరోసారి పునరావృతం అయితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే అందుకు సీఈలే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖా ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్‌సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావు, హరేరాం, శంకర్.. నీటిపారుదల శాఖా సలహాదారుడు అదిత్యా దాస్ నాథ్, డిప్యూటీ ఈఎన్‌సీ కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల శాఖా చీఫ్ ఇంజినీర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## బిజెపి మాటలకు..చేతలకు చాలా తేడా

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేసింది. అవసరమైన హెలికాప్టర్లు, పవర్ బోట్లు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని పంపించలేదని ప్రజల్ని గాలికి వదిలేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీటిని తెలంగాణ బీజేపీ నేతలు కూడా తిప్పికొట్టలేకపోతున్నారు. మామూలుగా అయితే సాయం చేసి విమర్శలపై ఎదురుదాడి చేయవచ్చు . కానీ ఎవరికి వార తమకెందుకులే అనుకుంటున్నారు. అందు వల్లే ఎవరూ ముందుకు రావడం లేదు. ఖమ్మంకు ఆ స్థాయిలో వరద వస్తుందని ప్రభుత్వం ఊహించలేకపోయింది. బుడమేరు విజయవాడను ముంచింది కాబట్టి... ఆ నీరు ఖమ్మం వైపు వస్తుందని అంచనా వేయలేకపోయారు. చివరికి మున్నేరు పెద్ద ముప్పు తెచ్చి పెట్టింది. ఆరేడు అడుగుల ఎత్తున నీరు పారడం అంటే చిన్న విషయం కాదు. మామూలుగా అయితే గోదావరికి వరదలు వస్తే.. ఖమ్మం జిల్లా ఉలిక్కి పడుతుంది. ఈ సారి మాత్రం అందుకు భిన్నంగ మున్నేరు ముంచేసింది. హెలికాప్టర్లు లేకపోవడం వల్ల చాలా మంది ఇబ్బంది పడ్డారు. ప్రభుత్వం విమర్శలు ఎదుర్కో వాల్సి వచ్చింది. తర్వాత రోజే రేవంత్ రెడ్డి ఖమ్మం పర్యటనకు వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు. మంత్రులు అక్కడే ఉండి సహాయ పునరావసా చర్యలు చేపట్టారు. అయినప్పటికీ.. ప్రభుత్వం పెద్దగా ఏమ చేయలేదన్న విమర్శలను మూటగట్టుకుంది. అదే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడింది. విపత్తు వచ్చినా కేంద్రం కనీసం హెలికాప్టర్ల పంపలేదని.. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని పంపలేదని రుజువు అయ్యింది. పక్కన ఉన్న ఆంధ్రాకు 120 పవర్ బోట్లు, హెలికాప్టర్లు, ఎయిర్ ఫోర్స్ కూడా సాయానికి వెళ్లింది. కానీ తెలంగాణకు ఎంతమాత్రం సాయం అందలేదు. అది కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమేనని బీఆర్ఎస్ విమర్శించింది. ఇంత జరుగుతున్నా తమపై వస్తున్న విమర్శలకు బీజేపీ కౌంటర్ చేయలేకపోతోంది. దీనికి కారణం సమాధానం లేకపోవడం కాదు. నేతలు పెద్దగా పట్టించుకోకపోవడమే. తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఒక్క లీడర్ కూడా బాధ్యత తీసుకోవడం లేదు. మరీ ముఖ్యంగా వరద పరిస్థితుల్లో బిజెపి పూర్తిగా విఫలం అయ్యింది. కేవలం విమర్శలకే పరిమితం అయ్యింది. బిజెపిలోఎవరికి వారు సొంత ఎజెండా ప్రకారం స్పందించడం అలవాటు చేసుకున్నారు. అందుకే వారు కేంద్రాన్ని కూడా గట్టిగా నిలదీయడం లేదు.

## విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

కాలేకపోయారని తెలిపారు. 'ప్రస్తుత కంపెనీల అవసరాలకు అనుగుణంగా మన విద్యావ్యవస్థ లేదు. మన రాష్ట్ర విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉంది. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకే నైపుణ్య యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నాం. రాష్ట్ర విద్యార్థులు అంతర్జాతీయంగా పోటీ పడేలా తీర్చిదిద్దాలని భావిస్తున్నాం. సమాజాన్ని సన్మార్గంలో పెట్టడంలో గురువులది కీలకపాత్ర. అదృష్టం కొద్దీ మన రాష్ట్రంలో ఆదర్శమైన గురువులు ఉన్నారు. ప్రభుత్వ నిర్ణయాలను మన గురువులు చక్కగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసినప్పుడు చక్కగా సహకరించారు. గురువులు ఎంత గొప్ప వాళ్ళైతే సమాజం కూడా అంత గొప్పగా మారుతుందని భట్టి విక్రమార్క అన్నారు. విద్యను, గురువులను గౌరవించేది కాంగ్రెస్ మాత్రమేనని వ్యాఖ్యానించారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామన్నారు. మరో 6 వేల ఉపాధ్యాయ పోస్టుల కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 27, 862 విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రకటించారు. ఇవాల్టి నుండే అమలు చేస్తున్నామని.. జీవో కూడా విడుదల చేశామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉందని.. అన్నారు.ఎమ్మెల్సీ కోదండరాంను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సన్మానించారు.ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు , ఎమ్మెల్యేలు కోదండరాం, నర్సిరెడ్డి, రఘోత్తం రెడ్డి , ఏవీఎన్ రెడ్డి, ఉన్నత విద్య మండలి చైర్మన్ లింబాద్రి, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, కమిషనర్లు దేవసేన , శృతి ఓజా , ఈవీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది

### - వరద బాధితులకు ఉడతా భక్తిగా సహాయం - బాధితులకు సరకులు పంపిణీ - వాహనాలకు హరీష్ రావు జెండా



**తొలి అక్షరం/సిద్ది పేట,సెప్టెంబర్5:** ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లిందని, వరద బాధితులకు సిద్దిపేట నుంచి ఉడత భక్తిగా సహాయం చేస్తున్నామని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. మానవ సేవయే మాధవ సేవ అని అందరూ ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయం వద్ద ఖమ్మం వరద బాధితులకు సరకులు పంపే వాహనాలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడారు. సహాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా పాలనా కాదు రాక్షస పాలన నడుస్తుందని, ముందుగా ప్రభుత్వం మేలుకుంటే మరింత ప్రాణ నష్టాన్ని తగ్గించే అవకాశం ఉండేదని హరీష్ రావు చురకలంటించారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంపిలు, ఎంఎల్ సిల నెల వేతనం వరద బాధితులకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ తరహాలో బిజెపి, మిగతా పార్టీల నాయకులు సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. తాము వరద బాధితులకు సహాయం చేయడానికి ఖమ్మం వెళ్తే తమపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడంతో పాటు కేసులు నమోదు చేశారని మండిపడ్డారు. వరద బాధితులు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తిపోశారని, సిఎం రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరని హరీష్ రావు హెచ్చరించారు. బిఆర్ఎస్ కు వస్తున్న స్పందన ను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నేతలు దాడులకు తెగపడ్డారని ధ్వజమెత్తారు. బాధితులకు అన్నం, నీళు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేక పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు నీళ్లలో మునిగి పోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 05:** ఢిల్లీ మద్యం విధానంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌తోపాటు తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ.. దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. అందుకు సంబంధించిన తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఢిల్లీ సీఎం కేజీవాల్ దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. అనంతరం ఈ కేసులో తీర్పును మంగళవారానికి సుప్రీంకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బెయిల్‌తోపాటు తనను అరెస్ట్ చేయడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. తన తీర్పును సెప్టెంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది. ఏడాది మర్చి 21వ తేదీన ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం తీహాడ్ జైలుకు ఆయన్ని తరలించింది. జూన్ 26న ఆయన్ని సీబీఐ అరెస్ట్ చేసింది. ఆ క్రమంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సుప్రీంకోర్టు సీఎం కేజీవ్రాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కానీ అప్పటికే ఆయన్ని సీబీఐ అరెస్ట్ చేయడంతో.. కేజీవ్రాల్ తీహాడ్ జైల్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. క ఈ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ మాత్రమే జైల్లో ఉన్నారు. ఈ ఆగస్ట్‌లో ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొని అరెస్టయిన ముగ్గురు.. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత, ఆప్ పార్టీ కమ్యూనికేషన్ మాజీ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్‌లు బెయిలుపై విడుదలయ్యారు. ఇక ఇదే కేసులో గతంలో అరెస్టయిన ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ ఈ ఏడాది ఏప్రిల్‌లో బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే.




## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు

**- ప్రధానోపాధ్యాయురాలు ఎం శ్రీదేవి**




**తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్5:** జడ్పిహెచ్ఎస్ ముప్పారం కలన్ పాఠశాల యందు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి పూలమాల వేశారు.అదే విధంగా పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వ హించడం జరిగింది.ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశా నికి చేసిన సేవ ఉపాధ్యాయ వృత్తి పట్ల ఉన్న అచంచలమైన ప్రేమ గురించి పిల్లలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పిల్లలు,ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## స్పందించిన కలెక్టర్



**తొలి అక్షరం/కురవి, సెప్టెంబర్5:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని మోదుగులగూడెం గ్రామంలో ఎర్రగడ్డ బజార్ లోని వరద వరద బాధితులను పరామర్శించిన అదన కలెక్టర్ లెనిన్ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ఏ అవసరం వచ్చిన మేము ఆదుకుంటామని భరోసా ఇచ్చి వెళ్లారు. సంబంధిత అధికారులకు మేము చెప్పి అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి వారిని ఓదార్పు ధైర్యం నింపి వెళ్లారు.ఈ కార్యక్రమంలో కొరివి మండల తాహసిల్దారు, కొరివి మండలం స్పెషల్ ఆఫీసర్,ఎంపీడీవో,ఎండిఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి కారోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్5:** 21 రోజుల క్రితం భర్త భార్యనీ చంపడంతో వాళ్లకున్న ముగ్గురు చిన్నారులు అనాధలు అయ్యారు.అసలే నిరుపేద కుటుంబం.ముగ్గురు పిల్లలు కడపర్తి లో ఉన్న వాళ్ళ తాతయ్య,అమ్మమ్మ దాసోజు వీరయ్య రాములమ్మ దగ్గర ఉంటున్నారు.విషయం తెలుసుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు నకిరేకల్ లో కడపర్తిలో ఉంటున్న వారి ఇంటికి వెళ్లి నాలుగు నెలలకు సరిపడా బియ్యం,నిత్యావసరాలు,10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్,కర్ణాటీ నరేష్,నరేందర్, శ్రీకాంత్,హరిప్రసాద్ వెంకటరత్నం, వెంకన్న,ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి మౌన పోరాటం

**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్5:** నర్సింహులపేట మండలం వంతడపల గ్రామంలో ప్రియుని ఇంటి ముందు ప్రియురాలు మౌన పోరాటం చేసిన ఘటన చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన వ్యక్తితో రెండు ఏండ్లుగా ప్రేమలో ఉన్నట్లు గత జనవరిలో సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి తల్లిదండ్రులు వివాహం చేసినట్లు తెలిపారు. ఇటీవల వీరి ప్రేమ వ్యవహారం భర్తకు తేలడంతో నూతనకల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఇరువురికి కౌన్సెలింగ్ ఇచ్చారు.వీరి వ్యవహారం తీరు మరకపోవడంతో భర్త భార్యను పుట్టింట్లో వదిలి వెళ్ళాడు.తల్లిగారింట్లో గొడవ జరగడంతో ఉదయం తన జీవితం ఆగం అయిందని పెళ్లి చేసుకోవాలని ప్రియుడి ఇంటి ముందు మౌన పోరాటం చేసింది.



## జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్5:** దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మెడికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తొర్రూర్ వారి సౌజన్యంతో గురువారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.మెడికేర్ హాస్పిటల్ మేనేజ్మెంట్ రాజేష్ మాట్లాడుతూ....జన వికాస చేసే కార్యక్రమాలు చాలా బాగున్నాయని అన్నారు.వారు చేసే ప్రతి కార్యక్రమం సేవా భావంతో కూడుకొని ఉంటుందని ప్రశంసించారు. అనాధ వృద్ధులు అనాధ పిల్లలు పర్యావరణ పరిరక్షణ మొక్కలు నాటడం పెరటి తోట పెంపకాలు చేయడం చాలా బాగుందన్నారు.విడిసి ప్రెసిడెంట్ ఆజాద్ చంద్రశేఖర్ వర్షాకాలం సీజన్లో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.జన వికాస చేసే సేవలను అభినందించారు.180 మందికి బీపీ షుగర్ టెస్ట్ లు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.మెడికేర్ సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ బృందం డాక్టర్ కోట నరేష్, కిరణ్, సందీప్,రాధాకృష్ణ,కళ్యాణ్,మల్లికార్జున,కారోబార్ సోమలింగం,వీడీసీ సభ్యులు సురేష్,సంజీవరెడ్డి, అంజయ్య పద్మ,రాధమ్మ,ధనమ్మ,వీడీసీ సభ్యులు జనవికాస సెంటర్ మేనేజర్ కందునూరి సుకన్య, మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గుగ్గిళ్ళ స్వర్ణలత, స్వరూప, లీడర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న జిల్లా పోలీస్‌లు

**- ముంపు బాధిత కుటుంబాలకు చేయూత**

**- బాధిత కుటుంబాలకు లక్ష రూపాయల విలువ చేసే నిత్య వసరల పంపిణీ**

**- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు**



**తొలి అక్షరం/మానుకోట, సెప్టెంబర్5:** ఇటీవల కురిసిన భారీ వర్షాలు మహబూబాబాద్ జిల్లాను అతలా కుతలం చేశాయి.అనేక గ్రామాలు నీట మునగడమే కాదు.పంట పొలాలు సైతం పడయ్యాయి.కొన్ని గ్రామాల్లో ప్రజలు నిరాశ్రా యులుగ మిగిలారు.ముంపు గ్రామాల బాధిత కుటుంబాల ఇబ్బందులను గమనించిన మరిపెడ పోలీస్ లు కొంత మంది దాతల సహకారంతో లక్ష రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీకి శ్రీకారం చుట్టారు.జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాద్ కేకున్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ముంపు బాధిత కుటుంబాలకు మరిపెడ పోలీస్ లు సహకరించడం అభినందనీయం అన్నారు.బాధిత కుటుంబాలు దైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

## సమాజానికి దిశా దశ నిర్దేశం చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్5:** నెక్కొండ మండల కేంద్రం అప్పలరావుపేట ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.రవీందర్ గురువులపైనే గురుజన బాధ్యత ఉందని సమాజానికి దిశా నిర్దేశం చేసే విడుదల బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని అప్పలరావుపేట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం భారత తొలి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునరంకితం కావాలని కోరారు.విద్యార్థులు సాధించిన విజయాల ప్రాతిపదికనే ఉపాధ్యాయుల సామర్థ్యాలను అంచనా వేయడం జరుగుతుందని,విలువలతో కూడిన ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకీలక మైనదన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి చిరు కానుకలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్,రవీంద్రనాథ్,గీత యాకయ్య,భూలక్ష్మి వెంకట్రాజం,దయాకర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రాంచంద్రునాయక్





**తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్5:** దంతాలపల్లి మండలంలో దాట్ల హైస్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వవిప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచంద్రు నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.అలాగే ఉపాధ్యాయ సేవలను కొనియాడుతూ... విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.అనంతరం స్కూల్ ఉపాధ్యాయులందరిని ఖాధి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బట్టునాయక్, జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యర్శి,దాట్ల మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్, జిల్లా నాయకులు పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము,మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్, ఉపాధ్యాయులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దంతాలపల్లిలో గురుపూజోత్సవం



**తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్5:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దంతాలపల్లిలో గురుపూజోత్సవం సందర్భంగా శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సంద్భంగా చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులను విద్యార్థినీ, విద్యార్థులు,శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వేణు మాధవరెడ్డి మాట్లాడుతూ....విద్యార్థుల్లో ఉన్న అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయులపాత్ర అమోఘమనితెలియజేయడం జరిగింది.ఉపాధ్యాయులు బోధించే పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను చేరాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి,స్టాఫ్ సెక్రెటరీ సురేందర్ గుప్త,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద ముంపు బాధితులకు నిత్యవసరాలు పంపిణి చేసిన భూపాల్ నాయక్ బృందం

**- మహబూబాబాద్ జిల్లాల్లో భూపాల్ నాయక్ వితరణ**

**- కిసాన్ పరివార్ సీఈఓ వివేక్**



**తొలి అక్షరం/మరిపెడ, సెప్టెంబర్5:** మహబూబాబాద్ జిల్లాలో వరద భీభత్సవం బారిన పడి సర్వస్వం కోల్పోయిన కుంటుంబాలను ఆదుకొనేందుకు కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్, కంపెనీ సీఈఓ వివేక్ పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వచ్చారు.మహబూబాబాద్ జిల్లా పోలీస్ సూపరిండెంట్ శ్రీ రాంనాథ్ ఆర్ కేకన్ కోరిక మేరకు మహబూబాబాద్ జిల్లాలో ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువులు అందించనున్నారు.వరదల వల్ల సర్వస్వం కోల్పోయిన ములకలపల్లి,మోదుగుగడ్డ తండా,కుమ్మరి తండా,బాలిని ధర్మారం,సీతారాం తండా,మోదుల గూడెం,ఉళ్లేపల్లి,ఫకీరా తండా, ఆలేరు, మహబూబాబాద్,మోదుగు గడ్డ తండా, పురుషోత్తమయగూడెం,రాకాసి తండా తదితర ప్రాంతాల్లో సుమారు 500 మందికి బియ్యంతోపాటు నిత్యవసర సరకులు అందించారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిత్యవసర సరకులతో వెళ్తు ఈ సందర్భంగా కిసాన్ పరివార్ సీఈఓ వివేక్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎన్నో విధాలుగా శాస్త్రీయ పద్ధతులు పాటిస్తూ,వ్యవసాయ ఉత్పత్తులను అంతర్జాతీయంగా ఎగుమ తులు చేస్తున్న కిసాన్ పరివార్ ప్రయివేట్ లిమిటెడ్ మహబూబాబాద్ జిల్లాలో వరద ముంపు బాధితు లకు సహాయం చేస్తూన్నట్లు ఆయన తెలిపారు.పలువురు వ్యాపార, వాణిజ్య,స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు తమకు తోచిన సహాయం అందించి వరద బాధితులను ఆదుకోవాలని కిసాన్ పరివార్ సీఈఓ వివేక్ కోరారు.తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా తమ కంపెనీ ఎప్పుడు సేవ కార్యక్రమాల్లో ముందు ఉంటుందని అన్నారు.మహబూబాబాద్ జిల్లాలో వరద భీభత్సవం మమ్మల్ని కలిచి వేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ప్రజలకు ఏ కష్టం వచ్చిన ఎప్పుడు తమ కంపెనీ చైర్మన్ భూపాల్ నాయక్ ముందు ఉంటాడని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డివై.గిరి,కిసాన్ పరివార్,భూపాల్ నాయక్,మరిపెడ మండల ఇంచార్జ్ వెంకటేశ్వర్లు ఎడెల్లి వెంకన్న కురవి,నర్సింహాలపేట, దంతాలపల్లి,చిన్న గూడూరు,సీరోల్,డోర్నకల్ టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## గురువుల పైనే గురుతర బాధ్యత

**- క్రాంతి హై స్కూల్లో ఘనంగా గురుపూజోత్సవం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్5:** నెక్కొంఢలోని చంద్రుగొండ లోని క్రాంతి హై స్కూల్ లో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజానికి దిశా దశ నిర్దేశం చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని, పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత తొలి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అంకితభావంతో విధులు నిర్వహించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునరంకితం కావాలని కోరారు. విద్యార్థులు సాధించిన విజయాల ప్రాతిపదికనే ఉపాధ్యాయుల సామర్థ్యాలను అంచనా వేయడం జరుగుతుందని, విలువలతో కూడిన ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి చిరు కానుకలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూరయ్య,సంపత్, రమేష్ సదానందం సుమన్, రాజమౌళి సుధాకర్,మాధవి, రవళి, రమాదేవి,పద్మ, శిల్ప , దీపిక, సౌజన్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# సమగ్ర పంట నష్ట సర్వే. రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - వ్యవసాయ అధికారిని యాస్మిన్



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్5:** ఇటీవలి భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను సమగ్ర పంట నష్ట సర్వే మండల వ్యవసాయ అధికారిని యాస్మిన్ చేపట్టారు.గురువారం మండలంలో రావిరాల మదరదుర్తి చిన్న నాగారం రాజుల కొత్తపల్లి ఆలేరు కాచుకల్ గ్రామాలలో సర్వే నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని యాస్విన్ మాట్లాడుతూ....మండలంలో వరి పంట 2320,ఎకరాలు కాగా నేడు వరి పంట 304 ఎకరాలు గుర్తించడం జరిగిదాన్నారు.పత్తి పంట 504 ఎకరాలు,మొక్క జొన్న 76 ఎకరాలు, పంట నష్టం జరిగినట్లు వెల్లడించారు. ఈ సమగ్ర పంట నష్టం పై సర్వేను మండల వ్యవసాయ విస్తరణ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల్లో కేటాయించిన తేదీలవారిగా రైతులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్ రవి ముజాహిద్ మనికంట కళ్యాణి చందన ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అయ్యా నేను బ్రతికే ఉన్నాను

### - బతికుండగానే చనిపోయినట్లు చిత్రీకరించి మా పట్టా లాక్కున్నరంటున్న బాదితులు - కలెక్టర్,ఎమ్మార్వో,ఎస్పైలకు ఫిర్యాదు

**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్5:** నేను బ్రతికి ఉండగానే చనిపోయినట్లుగా చిత్రీకరించి నా పేరు పై ఉన్న భూమిని వేరే వాళ్ళ పేరుపై పట్టా మార్పిడి చేశారని ఎర్రం మల్లయ్య అనే వ్యక్తి మీడియాను ఆశ్రయించిన ఘటన పర్వతగిరి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.మండలం లోని వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్యకు విస్తీర్ణం ఎకరం 25గుంటల వ్యవసాయ భూమి ఉందని గతంలో తీసుకున్న క్రాఫ్ లోన్ కు సంబంధించి రుణమాఫీ కాలేదని ఇటీవల ప్రధాని మోడీ ప్రకటించిన రైతు లకు పర్ధన మంత్రి కిసాన్ యోజన పథకం డబ్బులు అందరికీ వచ్చాయి.మాకు రాలేదని స్థానిక బ్యాంకు అధికారులను,వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే..నీ పేరు పైన భూమి లేదు మీ భూమిని ఎవరికో అమ్మావు బ్యాంకులో తీసుకున్న క్రాఫ్ లోన్ డబ్బులు కట్టాల్సిందని బ్యాంకు అధికారులు వేరే వారికి పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయని వ్యవసాయ అధికారులు తెలపడంతో కంగుతిన్న రైతు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి అర్టీఐ చట్టం ద్వారా సమాచారం తెలుసుకొని మీడియా ముందు తన గోడు వెళ్ళబోసుకున్నాడు.

### నేను ఎవరికీ భూమి అమ్మలేదు: ఎర్రం మల్లయ్య

వంశపర్యపరంగా నాకు మా తండ్రి కోమురయ్య నుండి 28 సంవత్సరాల క్రితం ఒక ఎకరం ఇరవై అయిదు గుంటల భూమి వచ్చింది.అప్పటినుండి ఇప్పటివరకు ఆ భూమిలో వ్యవసాయం మేమే సాగు చేసుకుంటూ వచ్చాము.మేము ఎవరికీ భూమి అమ్మలేదు.మా బ్రతుకు జీవనం పోషణ ఈ భూమి పైనే ఆధారపడింది. మా తదనంతరం మా పిల్లలకు భూమి ఉంటుందనే ఆలోచనతో భూమిని ఎవరికి అమ్మకుండా గోర్లను కాసుకుంటు జీవనం సాగిస్తున్నాము.అలాంటి మా కుటుంబం పై మూల్గె నక్కపై తాడి పండు పడ్డట్టు నేను చనిపోయానని తప్పుడు పత్రాలు సృష్టించి మాకు అన్యాయం చేద్దామనుకునే వారికి సహకరించిన గత ఎమ్మార్వో కోమి, సాక్షులుగా సంతకాలు పెట్టినవారిపై రిజిస్ట్రేషన్ చేసి అమ్మకాలు కొనుగోలు చేసిన వారిపై

### పోలీసులు రెవెన్యూ అధికారులు చట్టరిత్య చర్య తీసుకొవాలని వేడుకుంటున్నా..: ఎమ్మార్వో కొమిపై పలు ఆరోపణలు

గతంలో పర్వతగిరి మండల ఎమ్మార్వోగా కొమ్మి విధులు నిర్వహించిన సమయంలో ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్లు చాలా జరిగినయని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.ఒక వ్యక్తి బ్రతికుండగానే మరణించాడని నకిలీ డెత్ సర్టిఫికెట్ సృష్టించి, అతని పాస్ బుక్కు బ్యాంకులో పెట్టి క్రాఫ్ లోన్ తీసుకున్న అదేమి పట్టించుకోకుండా అతను మరణించాడని హెడ్ సర్టిఫికెట్ సృష్టితో ఇంకొకరిపై భూమి బదిలీ చేయడంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇలాంటి రిజిస్ట్రేషన్లు మరెన్నో జరిగాయని కొమిపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పర్వతగిరి మండలంలో కోమి ఎమ్మార్వో గా విధులు నిర్వహించిన సమయంలో ఎన్ని భూ రిజిస్ట్రేషన్లు చేశారు.వాటన్నిటిపై ఎంక్వయిరీ వేసి ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సదరు అధికారులను ప్రజలు వేరుకుంటున్నారు.

### సమస్య మా దృష్టికి వచ్చింది: ఎమ్మార్వో వెంకటస్వామి

బాధిత రైతులు జిల్లా కలెక్టర్‌ను కలవడం జరిగింది.అక్కడి నుండి మాకు పూర్తి విచారణ చేసి నివేదిక పంపించమని తెలిపారు.రెండు రోజుల్లో పూర్తి విచారణ చేసి నివేదిక సమర్పిస్తాము.దోషులు ఎంతటి వారైనా చర్యలు తీసుకోక తప్పదు.బ్యాంకులో పాస్ బుక్ ఉన్న తరువాత భూమిని రిజిస్ట్రేషన్ చేయడం సాధ్యం కాదు. బ్యాంకు లావాదేవీలు రెవిన్యూ రికార్డులు చూపిస్తాయి. ఎలా మార్పులు చేర్పులు జరిగాయి అనేది విచారణ చేస్తాం.




# నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం న్యాయం చేస్తాం

### - టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్



**తొలి అక్షరం/ నెల్లికుదురు, సెప్టెంబరు5:** తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని టి పి సి సి రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్ హామీ ఇచ్చారు. గురువారం నెల్లికుదురు మండల కేంద్రం రాజులకొత్తపల్లి గ్రామంలో పంట నష్టపోయిన ప్రతి రైతు పొలాన్ని వ్యవసాయ అధికారి ముజాహిద్ రైతులతో కలిసి సందర్శించారు.అనంతరం టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్ మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇచ్చే భాధ్యత కాంగ్రెస్ పార్టీ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి తీసుకున్నారని అన్నారు.రైతుల అభ్యున్నతి అభివృద్ధిపై ఎల్లప్పుడూ ఆలోచించే పార్టీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అని అందుకే ఈ దేశంలో 31 వేల కోట్ల రైతు రుణ మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన ఈ సందర్భంగాగుర్తు చేశారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), సెప్టెంబర్5:** మండల కేంద్రంలోని గురువారం నాడు టేక్మల్ ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ గా మనోజ్ఞ, ఏడీ, సంజన,జెడి, అక్షర,జిల్లా విద్యాధికారిగా,స్పందన, ఏ ఎం ఓ, నిహారిక, మండల విద్యాధికారిగా, మోక్షలత,ఉపాధ్యాయులు తెలుగు, కార్తీక్, రఘుపతి, హిందీ,సల్వా సుహాన, ఆస్మా ఇంగ్లీష్, సాక్షిత,ఉమారాణి, గణితం,ఎస్ వి శ్రీజ, హర్షవర్ధన్, జనరల్ సైన్స్, ఎస్ వి సాహితీ, శైలజ, సోషల్, కీర్తన, భానుప్రియ, వ్యాయామ ఉపాధ్యాయులుగా, హరికృష్ణ, కార్తీక్,ఆఫీస్ సబార్డినేట్, వెంకటరమణ, బీరప్ప, ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురకంటి కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు జానకిరామ్, విజయ్ కుమార్ ,శ్రీనివాస్, శ్రీధర్, అశోక్ ,మోహన్,దీపిక, లీల, బిన్నీ ,జోసెఫ్,అరుణకుమారి, నాగేందర్, పిడి, నర్సింలు , పర్యవేక్షించారు. అనంతరం ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# పిఆర్టియు పాపన్నపేట మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవం





**తొలి అక్షరం/పాపన్న పేట,సెప్టెంబర్5:** పాపన్నపేట మండల పిఆర్టియు అధ్యక్షులుగా పంతులు రాజు, ప్రధాన కార్యదర్శిగా దాసరి సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రాథమికోన్నత పాఠశాల ఎల్లాపూర్ లో ఏర్పాటు చేసిన పి ఆర్ టి యు మండల శాఖ సర్వసభ్య సమావేశంలో 2024 – 2026 సంవత్సరములకు మండల శాఖ అధ్యక్షునిగా పంతులు రాజు, ప్రధాన కార్యదర్శిగా దాసరి సురేష్ లు ,అసోసియేట్ అధ్యక్షులుగా సంతోష్ కుమార్ ,ఫసి యోద్దీన్, ఉపాధ్యక్షులుగా బాల అన పోతా రెడ్డి ,మహిళా ఉపాధ్యక్షులుగా సంపత్ కుమారి, మహిళా కార్యదర్శిగా శ్యామల, కార్యదర్శిగా నాగేశ్వర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై విశ్వాసంతో ఎన్నికలకు సహకరించిన ప్రతి పి ఆర్ టి యు బాద్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు .ఉపాధ్యాయ సమస్యల సాధనలో ఎప్పుడూ ముందుంటామని తెలియజేశారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల అన్ని రకాల బిల్లులు అన్నింటిని వెంటనే విడుదల చేయాలని, నూతన హెల్త్ కార్డులు జారీ చేయాలని, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని , 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు సత్వర న్యాయం చేయాలని , ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ల ను నియమించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సబ్బని శ్రీనివాస్ ,సుంకరి కృష్ణ, పత్రికా సంపాదకవర్గ సభ్యులు అంతమ్మ గారి వెంకటరామిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణమూర్తి ,అంజనా చారి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ , ఎన్నికల అధికారులు చంద్రశేఖర్ , సంతోష్ కుమార్ , మరియు రాష్ట్ర , జిల్లా ,మండల బాధ్యులు ,ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ వినాయక ఫ్రెండ్స్ నూతన కమిటీ ఎన్నిక

### - ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిస్టిక్ గవర్నర్ కుందూర్ వెంక రెడ్డి



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, సెప్టెంబర్5:** లయన్స్ క్లబ్ తొర్రూరు వినాయక ఫ్రెండ్స్ 2024 25 సంవత్సరానికి గాను ద్వితీయ కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవాన్ని కి సభ అధ్యక్షులు.. కందగట్ల సోమశేఖర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన లయన్ కుందూరి వెంక రెడ్డి డిస్టిక్ గవర్నర్ వారి సమక్షంలో ఇండక్షన్ ఆఫీసర్ లయన్ డాక్టర్ కె. సుధాకర్ రెడ్డి డిస్టిక్ చీఫ్ అడ్వైజర్ వారి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారోత్సవాన్ని లో ప్రెసిడెంట్ గా పద్మం యాదగిరి ప్రధాన కార్య దర్శిగా చిలకమారి రామచంద్రయ్య కోశాధికారిగా తల్లాడి హీరాదర్, వైస్ ప్రెసిడెంట్ గా బుధారపు శ్రీనివాస్ రెండవ వైస్ ప్రెసిడెంట్ గా వనం మోహన్ లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి లయన్ లక్ష్మీ నరసింహ రావు లయన్. శ్రీదేవి కొండ్లెఉమేష్ బిజ్జాల సోమన్న కూరపాటి జగన్ చిట్యాల శంకర్ బైరు సతీష్ పుప్పాల రవీందర్ ప్రజాపాత్ ప్రకాష్ ప్రజాపతి తగరం శర్వాన్లాల్ జార్జ్ మోంజి రేగురి శ్రీధర్ పి సోమయ్య రేగురి శ్రీనివాస్ చిలక మారి భాస్కర్ మార్గం హరి ప్రసాద్ చిట్యాల వెంకన్న తదితరులు ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ చీకటి పెద్దయ్య కుటుంబానికి ఆర్థిక భరోసా



**తొలి అక్షరం/చెన్నారావుపేట,సెప్టెంబర్5:** మండల కేంద్రంలోని లింగగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చీకటి పెద్ద య్య అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది.అయితే అతని కుటుం బానికి భరోసా గా కుటుంబానికి యువనాయకులు.మాదారపు చరణ్ 50 కే.జీల బియ్యం, కాంగ్రెస్ గ్రామ నాయకుల ఆధ్వర్యంలో రూ.11,100ఆర్థిక సహాయం గ్రామ పార్టీ అధ్యక్షులు చిందం కుమార్ సమక్షంలో అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సినియర్ నాయకులు మాదార పు.చంద్రయ్య,గత మాజీ సర్పంచ్ బొమ్మ నపల్లి గణేష్, ప్రస్తుత మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్,డాక్టర్ దేవేందర్, ఓరుగంటి ప్రభాకర్,రాకం రాంచంద్రు, తాడేం ప్రభాకర్, కడగండ్ల పెద్ద యాకయ్య,తాడేం రాంచంద్రు, కుక్కల అశోక్, రాకం.కర్ణాకర్,జక్కులసాల్మన్,డీలర్ అశోక్ పులి రాములు,రాకం వెంకన్న, కొల్లూరి రాజు కొల్లూరి అశోక్ కుక్కల కుమార్, కూరపాటి సదయ్య,కూరపాటి వెంకటే ష్,దాసరి వెంకటేశ్వర్లు, పైండ్ల వెంకన్న, పసునూరి. ప్రణయ్,ఈసంపెల్లి బిక్షపతి ఈరసారపు అజయ్ ముదురు కోళ్ల యాకన్నలు పాల్గొన్నారు.

# పిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/పాపన్నపేట,సెప్టెంబర్5:** అజ్ఞానం అనే అంధకారాన్ని తీసి జ్ఞానం అనే వెలుగును చూపే మా – మీ గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శభాకాంక్షలు తెలియ జేస్తున్నాము. పులి మామిడి మనోజ్,తాలెల్మ రాము,నల్ల చిన్న,రాగం అనిల్,సోమ శంకర్,నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎంపీడీఓగా విష్ణువర్ధన్ బాధ్యతలు స్వీకరణ



**తొలి అక్షరం/పాపన్నపేట,సెప్టెంబర్5:** పాపన్నపేట ఎంపీడీఓ గా విష్ణువర్ధన్ గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు.వెల్దుర్తి మండలంలో విధులు నిర్వహించి,బదిలీపై పాపన్నపేటకు వచ్చారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కాగా ఇది వరకు పాపన్న పేట ఇంచార్జ్ ఎంపీడీఓ గా రఘు బాధ్యతలు నిర్వహించారు.

# శాతవాహన స్కూల్‌లో ఘనంగా జరుపుకున్న ఉపాధ్యాయ దినోత్సవం

**తొలి అక్షరం/కరీంనగర్, సెప్టెంబర్ 5:** కరీంనగర్ జిల్లాలోని గోపాలపురం గ్రామంలో గల శాతవాహన స్కూళ్ళో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు, శాల్వాలతో, బహుమతులతో టించర్లందరిని సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి ప్రధానఉపాధ్యాయుడుకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి మరియు టీచర్స్ డే గురించి పిల్లలకి గొప్పగా వివరించారు, అలాగే టీచర్ల వృత్తి గురించి ప్రధానఉపాధ్యాయుడు పిల్లలకి వివరించారు.



# జడ్చర్ల లో భారీగా నల్లబెల్లం పట్టివేత

**- నల్ల బెల్లాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు, అరెస్ట్**

**- 21.3 టన్నుల నల్ల బెల్లం పట్టివేత..**



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్22, సెప్టెంబర్ 5:** ప్రభుత్వ అదేశాలతో ఎక్సైజ్‌శాఖ, నాటుసారాను నిర్మూలించాలనే లక్ష్యంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో విస్తృతంగా దాడులు చేస్తుంది. నాటుసారా తయారీని ప్రోత్సహించి లబ్ది లబ్ధిపొందాలని, పల్లెలకు నాటుసారా తయారీకి వినియోగించే నల్ల బెల్లం సరఫరా చేసే ఇద్దరు వ్యక్తులపై ఎక్సైజ్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. సంబంధిత అధికారులు తెలిపిన వివరాలలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి చాలా కాలంగా నాగర్ కర్నూలు జిల్లాలోని తెలకపల్లి కి నాటుసారాకు వినియోగించే బెల్లం, పటికను పోలీసులకు దొరకకుండా సరఫరా చేస్తున్నారు. పక్కాగా అందుకున్న సమాచారం మహబూబ్ నగర్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ పోలీసులు జడ్చర్ల బస్ స్టాండ్ దగ్గర రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు హైదరాబాద్ నుంచి వచ్చిన అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాన్ని నిలిపి తనిఖీలు నిర్వహించగా అందులో ఉన్న 60 బ్యాగుల బెల్లం, ఒక బ్యాగులో 30 కేజీలు మొత్తం 1800 కేజీల బెల్లాన్ని, 10 లీటర్ల నాటుసారాను, 20 కేజీల పటికను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి బెల్లాన్ని సరఫరా చేస్తున్న కత్రావత్ శ్రీనును అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సామాగ్రిని దేవదరుకుంటా, తెలకపల్లికి తీసుకెళ్తున్నని తెలిపారు. ఇట్టి నెరస్థున్ని తీసుకొని అధికారులు అతను వీటిని తెచ్చిన హైదరాబాద్ లోని శివరాంపల్లి ఎక్స్ రోడ్ దగ్గరికి వెళ్లి అక్కడే ఉన్న అశోక్ లేలాండ్ లారీలో ఉన్న 650 సంచుల నల్ల బెల్లం, ఒక్కో సంచి 30 కేజీలు మొత్తము 19500 కేజీలు, 40 కేజీల పటిక, 40 లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకున్నారు. లారీలో ఉన్న కర్ణాటక లోని బీదర్ కు చెందిన MD రఫీని అరెస్ట్ చేశారు. ఇట్టి బెల్లం , సారా ను నాగర్ కర్నూల్, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగామ జిల్లాలకు విక్రయిస్తున్నట్లు నిందితులు తెలిపారని వివరించారు. ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్న రెండు వాహనములు మొత్తము 21.3 టన్నుల బెల్లం విలువ మొత్తము కలిపి రూ.68.5 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. బెల్లాన్ని పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ మెంట్ ఏఈఎస్ శ్రీనివాస్, సీఐలు బాలకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శారద, విప్లవ రెడ్డి, ఎస్సై సృజన్ రావు, నాగరాజు తోపాటు సిబ్బంది పాల్గొన్నారు. బెల్లం సరఫరా చేస్తున్న వాహనాలను పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ మెంట్ అధికారులను, సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ విజయ భాస్కర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- అర్ధ శతబ్దాపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,సెప్టెంబర్5:** అర్ధ శతబ్దాం తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ను ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం తొరూర్ పట్టణం లోని జడ్పీఎసె స్ పాఠశాల లో 1974-75 లో ఎస్ఎస్‌ఎస్సి చదివిన పూర్వ విద్యార్థులు సుమారు 40 మంది స్థానికంగా అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. తాము సుదీర్ఘకాలం తర్వాత కలుసుకున్న మిత్రులందరూ తమ తమ అనుభవాలను తమ చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరి తో ఒకరు పంచుకొని ఆత్మీయతను చాటుకున్నారు తమ నుండి గతించిన తోటి విద్యార్థులకు ఉపాధ్యాయుల కు అంజలి ఘటించారు, 50 సంవత్సరాల తరువాత విడిపో యిన తమ స్నేహితులను ఒక వేదిక మీదికి చేర్చడం ఒక అద్భుతం అని తమ జీవితం లో మరుపురాని ఘట్టం గా గుర్తుపెట్టుకుంటామన్నారు తమ కు 64 సంవత్సరాలు ఉంటాయని, తాము 5 తరాలను చుసినవారవడం మేము మరల కలుసుకొని మాట్లాడుకోవడం, నేర్చుకున్న అనుభవాలను పంచుకున్నారు తమ గురువులు ప్రధానోపాధ్యాయులు గంట రామ్ రెడ్డి అనుమాండ్ల వెంకట్ రెడ్డి,పి కిషన్ రావు లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మేట వేసిన రైతుల పొలాలకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం ఇవ్వాలి

**- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి**

**తొలి అక్షరం/కురవి,సెప్టెంబర్2:** చెరువులు కుంటలు తెగి మట్టి ఇసుక మేట వేసిన పొలాలకు ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అతి భారీ వర్షాల వలన అయ్యగారిపల్లి కందికొండ మోదుగుల గూడెం సూదనపల్లి చెరువులు కుంటలకు గండిపడగా సిపిఐ బృందం పరిశీలించి ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎడతెరిపి లేని అతి భారీ వర్షాల వలన చెరువులకు గుంటలకు గండిపడి ఇసుక మట్టి పొలాలలో మేట పెట్టడం వలన ఎకరా, రెండు ఎకరాలు ఉన్న దళిత, గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోయారని, మేట మట్టిని తీసివేయడానికి భారీగా ఖర్చు కావడమే కాక వానాకాలం, యాసంగి పంటను నష్టపోవడం జరుగుతుంది కాబట్టి అట్టి రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని, మత్స్యకారులు చెరువులలో పెట్టుబడి పెట్టి చేపలు పోయడం, గండి పడటంతో చేపలన్ని వెళ్ళిపోయి తీవ్రంగా నష్టపోయారు తగు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అతి వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి వ్యవసాయ అధికారులు సర్వే చేసి ఎకరాకు పదివేల నష్టపరిహారం ఇవ్వాలని, కూలిపోయిన ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని కోరారు. తెగిన చెరువులు కుంటలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుర్ర సమ్మయ్య కన్నె వెంకన్న, పోలేపాక వెంకన్న కందుల యాకయ్య, బొల్లు వెంకన్న, గజ్జి చంద్రయ్య, జి అనిల్ నరేష్ నర్సింగం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధైర్య పడకండి ..అండగా ఉంటా..

**- 120 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ..**

**- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్..**





**తొలిఅక్షరం/నెల్లికుదురు ,సెప్టెంబర్ 05:** అధైర్య పడకండి నేను మీకు అండగా ఉంటాను అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటు హుస్సేన్ నాయక్ హామీ ఇచ్చారు. గురువారం మండలంలోని రావిరాల గ్రామంలో ఇటీవల తుఫాను తాకిడికి పూర్తిగా ఇల్లు కోల్పోయి న వరద బాధితులను ఆయన పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా పకృతి విపత్కర పరిస్థితులు రావడం చాలా బాధాకరమని ఇలాంటి పరిస్థితుల్లో ధైర్యం కోల్పోకుండా మనోధైర్యంతో ఉండడం చాలా అవసరమన్నారు ఇటీవల అకాల వర్షాలు కురిసి ఇంటిలోకి నీరు రావడం,చెరువు కట్టలు తేగిపోయి ఇక్కడ ప్రజలకు, రైతులకు తీవ్ర నష్టం జరిగిందని రైతుల పొలాలు పూర్తిగా పంట నాశనంతో నష్టపోయారనిఅవేదన వ్యక్తం చేస్తూ ఈసందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కూలిన వారికి పక్క ఇల్లు మంజూరు చేయాలని అలాగే ఇళ్ల లోనికి నీరువచ్చిన వారికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐదు రోజులు ఐన ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవడం చాలా బాదకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి తమ వంతు సహాయంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. 120 మంది వరద బాధిత కుటుంబాలకు తన వంతు సహాయంగా నిత్యవసర సరుకులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శివ సాయి గౌడ్, చంద్ రాజ్ రాస యాకి రెడ్డి చట్ల నరేష్ సాగర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు సలాం..!!

**రావిరాలల్లో నిరంతర పారిశుధ్య కార్మికుల సేవలు ..**

**"మూడు రోజుల నుండి గ్రామస్తుల మన్నలను పొందిన 50 మంది కార్మికులు..**




**తొలిఅక్షరం/నెల్లికుదురు ,సెప్టెంబర్ 05:** తుఫాను ప్రభావంతో పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకున్న గ్రామంలో పారిశుధ్య కార్మికుల సేవలుమరువలేనివి.. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని రావిరాల గ్రామంలోని గత మూడు రోజులుగా అకాల వర్షానికి రోడ్లు కొట్టుకపోయి సైడ్ కాలువలు పొడుచుకు పోయి గ్రామమంతా చెత్తాచెదారంతో పేరుకుపోవడం వలన గ్రామం అపరిశుభ్రంగా తయారై ఎక్కడచూసిన దుర్గంధం వెలువడుచున్న తరుణలో అధికారుల ఆదేశాల మేరకు గత మూడు రోజుల నుండి 50 మంది పారిశుధ్య కార్మికులుకష్ట పడి పనిచేస్తున్న వివిధవిభాగాలకు చెందిన గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల చేస్తున్న సేవలను చూసి గ్రామస్తులు కొనియాడారు. చాలిచాలని వేతనాలతో పనిచేసే కార్మికుల్లో ఒకరైన పారిశుధ్య కార్మికులను కనీసం ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించక పోవడం చాలా బాధాకరమని తెలంగా గ్రామ పంచాయితీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల కార్యదర్శి బొల్లం ఎల్లయ్యఈ సందర్భంగా అవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మమ్ములను ఇంతవరకు మమ్మల్ని ఉద్యోగులుగా గుర్తించక పోవడంచాలా బాధాకరమన్నారు .రెండవ పి ఆర్ సి లు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీసం 26 వేల రూపాయలు ఇన్సూరెన్స్ ఐదు లక్షలు ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.

# నష్టపోయిన ప్రతి ఇంటికి సాయం అందిస్తాం ?

**- పంటలు నష్టపోయిన రైతులకు పదివేల రూపాయలు ప్రభుత్వం అందిస్తుంది? - ఇది ప్రజా ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటాం ఎవరు అధైర్య పడొద్దు? - డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ డాక్టర్ రామచంద్రనాయక్**

**- ట్రాక్టర్ నడుపుతూ కార్యకర్తలతో కలిసి రైతుల సమస్యల కోసం బయలుదేరిన డోర్నకల్ ఎమ్మెల్యేరామచంద్రనాయక్**





**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్ 5:** 'రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలు అవస్థలు పడుతుంటే కనీసం పరామర్శించాలన్న సోయి కూడా ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌కు లేదనీ. ప్రజలకు అండగా నిలవాల్సిందిపోయి ప్రజలను తప్పుదోవ పట్టించేలా భారాస నాయకులు మాట్లాడటం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం' అని రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు. నరసింహుల పేట మండలంలోని వంతాడపుల నరసింహుల పేట గొల్ బొడ్క తండా గ్రామపంచాయతీల పరిధిలలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రాధారి సరిగా లేకున్నా ట్రాక్టర్పై స్వయంగా ఎమ్మెల్యే ట్రాక్టర్ నడుపుకుంటూ కార్యకర్తలతో కలిసి ఇటీవల కురుస్తున్న వర్షాలకు వరద ప్రభావంతో తగ్గిపోయిన కుంటాలను చెరువులను వారు పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పది సంవత్సరాల్లో విపత్తుల నిర్వహణ విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన ఘనత భారాసదే. ఆ విభాగాన్ని కొంతైనా పటిష్ఠం చేసి ఉంటే ఈ వర్షాలకు నష్టాలు కొద్ది మేరకైనా తగ్గేవి. చినుకు పడిన క్షణం నుంచి ప్రభుత్వం ప్రజల్లో ఉన్నందువల్ల భారీ నష్టాన్ని తగ్గించగలిగాం. 2022లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలతో వరద వచ్చినప్పుడు ప్రజల దృష్టి మళ్లించేందుకు క్లౌడ్ బరస్ట్, విదేశీ కుట్ర అంటూ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అర్థం లేని వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కూడా సహకరించి సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యంలో కావాలని ఒకరికి ఒకరం సహకరించుకుంటూ ముందుకు వెళితే మళ్ళీ విపత్తు నుంచి బయట పడవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక తహశీల్దార్ నాగరాజు. ఎండిఓ కే మాధవి విద్యుత్ అధికారి ఏఈ పాండు నాయక్. ఇరిగేషన్ ఆఫీసర్ డి ఈరాజ్ కుమార్. తో పాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి సోమిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్ దేవీలాల్ నాయక్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ వెంకన్న గౌడ్ ధార్శు నాయక్ వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ వెంకన్న ఉప్పలయ్య నరేష్ నాయక్ మధుకర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ మల్లయ్య అనిల్ నాయక్ రమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేష్ మధు యాకయ్య యాదగిరి అశోక్ రెడ్డి అనిల్ కుమార్ యాదవ్ లింగన్న భిక్షం ఉపేందర్ నాగరాజు ముకేష్ కొంపల్లి యకాన్న తదితరులు పాల్గొన్నారు.

# బంధంపల్లి గ్రామంలో హెల్త్ క్యాంపు

**- అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది**



**తొలిఅక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్5:** వర్షాకాలం వచ్చేసింది. ఇటీవల దంచికొడుతున్న వానలకు వరద ప్రవాహానికి గురైన బంధం పల్లి ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, డయేరియా, డెంగీ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండటంతో ఈ నేపథ్యంలో వైద్య, ఆరోగ్యశాఖ ప్రజలను అప్రమత్తం చేస్తున్నది. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు రోగాల బారీన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నది. వానకాలమంటేనే వ్యాధుల సీజన్. ఇటీవల కురిసిన భారీ వర్షానికి వాతావరణం మొత్తం మారిపోయింది. చల్లగా ఉంటున్నది. గుంతల్లో నీరు నిలిచిన ప్రదేశాలతో పాటు మురుగు కాల్వల్లోనూ దోమలు, ఈగల వ్యాప్తి ఎక్కువవుతుంది. ముఖ్యంగా కలుషిత నీరు తాగడం వల్ల రోగాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా రోడ్ల మీద ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. దీంతో వరద ప్రభావానికి గురైన బంధంపల్లి ప్రజలకు వైద్య సిబ్బంది వైద్య క్యాంప్ ఏర్పాటుచేసి వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు. ఎం ఎల్ హెచ్ పి మనీషా ఏఎన్ఎం పద్మ ఆశా కార్యకర్తలు ముక్కెర్ల సరిత లింగంమల్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాకాసి తండాలో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి: డిఎంహెచ్ఓ



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్5:** వరద ముప్పుకు గురైన రాకాసి తండా లో అంటు వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని డి ఎం హెచ్ ఓ వట్టికూటి సుబ్బారావు తెలిపారు బుధవారం మండలంలోని రాకాసి తండా వరద బాధితుల పునరావసకేంద్రమైన జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అజ్మీర తండ గ్రామపంచాయతీ శివారు రాకాసి తండాలో ఆయన పర్యటించి వైద్య సిబ్బంది కి ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత, పరిశుభ్రమైన నీరు ఆహారం తీసుకునే విధంగా సూచనలు చేయాలని డయేరియా రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. హెల్త్ సూపర్వైజర్ పి వినయ కుమారి ఏఎన్ఎం లు ఆర్ సీత అనిత ఆశా వర్కర్లు రేణుక విజయ తదితరులు పాల్గొన్నారు.

# రాకాసి తండా బంధం పల్లిలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు

**- అదనపు కలెక్టర్ పొడి శెట్టి శ్రీజ**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్5:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్నటువంటి రాకాసితండా తో పాటు బంధంపల్లి, మండలంలోని ఇతర గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన పారిశుధ్య చర్యలు, క్లోరినేషన్, సైడు కాలువల పునరుద్దరణ, రోడ్లు శుభ్రపరచుట రోడ్ల పైన పడిన భారీ వృక్షాలు తొలగింపు, కూలిపోయిన గోడలు తొలగించడం వంటి పనులని చేయించడం జరిగింది. అదేవిదంగా శ్రీయుత అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు(శ్రీమతి పొడిశెట్టి శ్రీజ) గారు మండలంలోని వర్షాలకు దెబ్బతిన్న గ్రామాలను సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పివి రామకృష్ణ ఎంపీడీఓ సిలార్ సాహెబ్ , ఎంపీ ఓ సూర్యనారాయణ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వీరయ్య లహరి హెల్త్ సూపర్వైజర్ పి వినయ కుమారి ఏఎన్ఎం ఏఎన్ఎంలు ఆర్ సీత ఆశ రేణుక విజయ స్పెషల్ ఆఫీసర్ ఉదయశ్రీ గ్ పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణ అనూష రమేష్ భాస్కర్ దీప్తి అంజయ్య పారిశుధ్య కార్మికులు మేగడ సైదులు నాగండ్ల పుల్లయ్య కత్తుల బిక్షంలు పాల్గొన్నారు



# వరద బాధితులకు అండగా కిసాన్ పరివార్ సంస్థ అధినేత భూపాల్ నాయక్

- నిత్యవసర సరుకుల పంపిణీ
- రైతులు అధైర్య పడవద్దు అండగా ఉంటాం
- వరద బాధితులకు అన్ని విధాలుగా ఆదుకుంటుంది కిసాన్ పరివార్ సంస్థ
- వరదలతో నష్టపోయిన కుటుంబాల పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
- కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్





**తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్5:** వరుణుడు ఉగ్రరూపం దాల్చడంతో ఏకధాటిగా పడిన వర్షానికి ఆకేరు వాగు పొంగి పొర్లడంతో వరద ఉధృతి కి లోతట్టు ప్రాంతాలు జలమయంలో చిక్కుకోవడంతో వరద బాధితులు నిరాసులైనారు.వరద బాధితుల పరిస్థితులను చూసి చలించిపోయిన కిసాన్ పరివార్ వ్యవస్థాపకుడు భూపాల్ నాయక్ కిసాన్ పరివార్ సంస్థ ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండలం సీతారాం నాయక్ తండ ను,సీరోల్ మండలంలోని దుబ్బా తండా,నెల్లికుదురు మండలంలోని రావిరాల వరద బాధితుల ఇళ్లను కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్,కిసాన్ పరివార్ సంస్థ టీం సభ్యులతో కలిసి పర్యటించి జరిగిన నష్టాన్ని బాధితులను అడిగి తెలుసుకొని కన్నీటి పర్యామవుతున్న వరద బాధితులను ఓదార్చి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. **కన్నీటిపర్యం అవుతున్న సీతారాం నాయక్ తండా వాసులు...** ఆకేరు కోపానికి మరిపెడ మండలంలో పురుషోత్తమయ గూడెం బ్రిడ్జి ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అంతరయం ఏర్పడిందని సీతారాంనాయక్ తండా వాసులకు తీరని నష్టాన్ని మిగిలించిందని కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి వరద బాధితులకు ధైర్యాన్ని కల్పించారు.ప్రభుత్వం వరద బాధితులను గుర్తించి వాళ్లను ఆర్థికంగా ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతుల పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించి రైతులకు తక్షణమే నష్టపరిహారాన్ని అందజేయాలన్నారు.రైతులు అధైర్య పడవద్దని కిసాన్ పరివార్ సంస్థ నుండి కూడా సహాయ సహకారాలు అందే విధంగా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. **బురద మయంగా మారిన దుబ్బ తండ...** ఆకేరు పరివాహక లోతట్టు ప్రాంతమైన మహబూబాద్ జిల్లా సీరోల్ మండలంలోని దుబ్బ తండా పూర్తిగా తుడుచుకుపోయి బురద మయంగా మారిందని కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ అన్నారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ స్వయంగా తండాను పర్యవేక్షించి నిత్యవసర సరుకులను పంపిణీ చేశామని,దుబ్బ తండా వాసులకు రైతులకు కన్నీరే మిగిలిందని సీతారాం నాయక్ తండా కన్నా ఎక్కువగా నష్టం దుబ్బ తండా వాసులకు జరిగిందని ప్రభుత్వం మీ తండా పై ప్రత్యేక దృష్టి పెట్టి తండా వాసులను ఆదుకోవాలనన్నారు.వరి,మిర్చి పంట పూర్తిగా దంతం అయిందని వాటి నష్టాన్ని అంచిన వేసి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ఇంటిలో నిల్వ ఉన్న వరి ధాన్యం పూర్తిగా తడిసి మొలకలు వచ్చాయి.మీడియా సమక్షంలోనే రైస్ మిల్లర్లకు ఫోన్ చేసి తడిచిన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయాలని,ఆ డబ్బులను కూడా కిసాన్ పరివార్ సంస్థ అందజేస్తుందన్నారు.తండా వాసులు ఎవరు కూడా అధైర్యపడవద్దని అవసరమైనంత సాయం కిసాన్ పరివార్ సంస్థ చేస్తుందని,ప్రభుత్వం దృష్టి కూడా వరద బాధితుల సమస్యలను తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా బాధ్యతలు తీసుకుంటామన్నారు. **సురక్షిత ప్రాంతాలకు తరలించండి: సీతారాం నాయక్ తండ,దుబ్బ తండా వాసులు ...** లోతట్టు ప్రాంతంలో ఉండి ప్రాణ భయంతో బతుకుతున్నాము ఆకేరు తీవ్ర నష్టాన్ని మిగిలిచ్చిందని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి తండావాసులకు సురక్షితమైన ప్రదేశంలో ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి ఇవ్వాలన్నారు.ప్రభుత్వాలు వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ఆదుకోవాలని వేడుకున్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి సరుకులను అందజేసిన కార్యక్రమంలో కిసాన్ పరివార్ సంస్థ సురేష్,హరిబాబు,ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్,ఇండిపెండెంట్ జర్నలిస్ట్ డి వై గిరి,మండల ఇన్చార్జులు ఎడెల్లి వెంకన్న,కారంపురి వెంకటేశ్వర్లు,విష్ణు నాయక్,భీమా నాయక్,గణేష్,శంకర్ నాయక్,రామ్మూర్తి నాయక్,రవి ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ రుజువు చేసేకున్న మీనాక్షి

కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ కాంపౌండ్ నుంచి వస్తున్న ది గోట్ వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో తమిళం, తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల అయ్యింది. మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సినిమా విడుదల సందర్భంగా మీడియాతో సినిమా విశేషాలు షేర్ చేసుకుంది. ఈ చిత్రంలో నేను మోడ్రన్ యువతి పాత్రలో కనిపిస్తాను. నేను నిజ జీవితంలో ఎలా ఉంటానో.. అంతే సారుప్యంగా, ఫన్నీగా నా క్యారెక్టర్ ఉంటుంది. సినిమాలో ప్రతీ పాత్రకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంటుంది. సినిమా కథకు నా పాత్ర చాలా ముఖ్యమైందంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో పోషిస్తుండగా.. ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది. ఈ మూవీలో ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, వీటీవీ గణెళిశ్, అజ్మల్ అమీర్, మనోబాల ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తుండగా.. యువన్ శంకర్ రాజా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.





# శంకర్ తండాలో మెడికల్ క్యాంప్ నిర్వహించిన ఎంఎల్‌ఎచ్‌పి డాక్టర్ రాజకుమార్

**తొలి అక్షరం/పెద్దవంగర,సెప్టెంబర్5:** పెద్దవంగర మండలం లోని శంకర్ తండాలో మెడికల్ క్యాంపు నిర్వహించారు క్యాంప్ లో భాగముగా అధిక వర్షాల కారణముగా సీజనలు జ్వరాలు బిపి షుగర్ పెషేంట్స్ చూడడం జరిగింది 10మందికి పైగా పెషేంట్స్ రక్త పరీక్షలు చేయడం జరిగింది మలేరియా టీపాయిడ్ డెంగ్యూ పరీక్షలు చేపించడం జరిగింది అన్నారు ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి మురుగు నీరు లేకుండా చూసుకోవాలి అన్నారు.ఎం ఎల్ ఎచ్ పి డాక్టర్ రాజ్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ రమేష్, ఏ ఎన్ ఎం బూబ, ఆశవర్కర్ పుష్ప తదితరులు పాల్గొన్నారు

# ఏకశిలాలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్5:**భారతదేశంలో మేధావులు జ్ఞానులు, ఉపాధ్యాయులు గౌరవించే డాక్టర్, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా, వరంగల్ ఖమ్మం, ప్రధాన రోడ్డు కుమార్గంలో గల, ఏకశిలా విద్యాసంస్థ, నందు, అకళాశాల ప్రిన్సిపల్, ఎండి బాబు అధ్యక్షతన జరిగిన, ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన, ఏకశిలా గ్రూప్స్, చైర్మన్ డాక్టర్, గౌరు తిరుపతిరెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వాల చేశారు.అనంతరం డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, తొలి ఉపరాష్ట్రపతి, మలి రాష్ట్రపతిగా, వారు సాధించిన విజయాలను, గురించి తెలియజేశారు, విద్యలో అనేక మార్పులు సంభవించాలని, కాలానికి అనుగుణంగా, ఉపాధ్యాయుడు విద్యను బోధించాలని, ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థుల అన్వేషించాలని, సూచించారు, అలా శ్రమించినప్పుడే, అనుకున్న, లక్ష్యాలు సాధిస్తామని అన్నారు, అమూల్యమైన సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఎండి బాబు మాట్లాడుతూ...అన్ని వృత్తుల లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి చాలా గర్వించదగిన వృత్తి అని, సమాజ పురోగతిని స్వబూజాలపై, మొయ్యాలని, రాబోయే విద్యార్థులకు, సర్వతో ముఖాభివృద్ధికి, దృహదం చేయాలని ఉపాధ్యాయులకు హితోపలికారు. వైస్ ప్రిన్సి,పాల్ కూనూరి రవి కిరణ్, అకడమిక్ ఇంచార్జ్ వి అమర్నాద్, స్టాఫ్ ఇన్ చార్జెస్ పి ఈ టి స్, విద్యార్థులు తదితరులు పాల్గొని, వేడుకలను దిగ్విజయం చేశారు.

# ఏకశిల ఉపాధ్యాయులని సన్మానించిన తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్, అనువంశిక ఆయుర్వేదిక్ వైద్యుడు పస్తం సాంబ







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్5:**గురుర్బ్రహ్మ గురుర్విష్ణు గురుదేవో మహేశ్వర గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమ అని తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ అనువంశిక ఆయుర్వేదిక్ వైద్యుడు పస్తం సాంబ అన్నారు.అయినవోలు మండలం ఖమ్మం హైవే లోని ఏకశిల సిబిఎస్ఐ అండ్ స్టేట్ స్కూల్ లో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఏకశిల ప్రిన్సిపాల్ ఎండి బాబా,వైస్ ప్రిన్సిపాల్ కునూర్ రవిని తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ రాష్ట్ర బ్యూరో అనువంశిక ఆయుర్వేదిక్ వైద్యుడు పస్తం సాంబ శాలువాతో సన్మానించారు. ఏకశీల ఉపాధ్యాయులు నరేష్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగచైతన్య పదిహేనేళ్ల ప్రయాణం

సినీ పరిశ్రమలో వారసుల రాక కొత్తేమీ కాదు. విజయం సాధించి, నిలిచిన వారు కొందరైతే.. సక్సెస్ అందుకునే ప్రయత్నంలో ఉన్నవాళ్లు మరికొందరు. ఈ క్రమంలో సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని కొనసాగిస్తున్న స్టార్ కిడ్స్‌లో ఒకడు నాగచైతన్య. అక్కినేని నాగేశ్వర్ రావు ఫ్యామిలీ నుండి నాగార్జున కొడుకుగా.. ఏఎన్ఆర్ మనవడిగా జోష్ సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమయ్యాడు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న చైతూ విజయవంతంగా పదిహేనేండ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నాడు. వాసు వర్మ డైరెక్షన్‌లో చైతూ నటించిన జోష్ 2009 సెప్టెంబర్ 5 వచ్చి, నేటితో 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. కథ, దర్శకులపై నమ్మకముంచి.. సినిమా సినిమాకు నటుడిగా తనను తాను నిరూపించుకున్న చైతూకు తండేల్ మేకర్స్, ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు, కోస్టార్లు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. నాగచైతన్య ప్రస్తుతం చందూమొండేటి డైరెక్ట్ చేస్తున్న తండేల్‌లో నటిస్తున్నాడు. సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు తెరకెక్కిస్తున్నారు. మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే మేకర్స్ తండేల్ నుంచి షేర్ చేసిన ఫస్ట్ లుక్‌లో చైతూ మత్స్యకారుడిగా ఊర మాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి.



